# ఈనాడు
## తూర్పుగోదావరి

మంగళవారం 10 ఏప్రిల్ 2018 — 16 పేజీలు


## జేఎన్టీయూకే ఇన్‌ఛార్జి వీసీగా రామకృష్ణారావు

కాకినాడ(భానుగుడి సెంటర్), న్యూస్‌టుడే: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం(కాకినాడ) ఇన్‌ఛార్జి ఉపకులపతిగా కృష్ణా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావును నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. జేఎన్టీయూకే ప్రస్తుత వీసీ ప్రొఫెసర్ వి.యస్.యస్.కుమార్ పదవీకాలం సోమవారంతో పూర్తయింది. రామకృష్ణారావు సోమవారం రాత్రి ఇన్‌ఛార్జి ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు వర్సిటీ అధికారులు, ఆచార్యులు శుభాకాంక్షలు తెలిపారు.



ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు

### కుమార్‌కు సన్మానం

వీసీగా సోమవారంతో పదవీకాలం పూర్తిచేసుకున్న వీయస్‌యస్ కుమార్‌ను ఉదయం వర్సిటీ సెనెట్‌హాలులో జరిగిన కార్యక్రమంలో వర్సిటీ ఆచార్యులు, సిబ్బంది సత్కరించారు. రెక్టార్ కె.పూర్ణానందం, రిజిస్ట్రార్ వీవీ సుబ్బారావు, ఓఎస్డీ కేవీ రమణ, ఆర్‌అండ్‌డి డైరెక్టర్ సీహెచ్.సాయిబాబు, ప్రిన్సిపల్ జీవీఆర్ ప్రసాదరాజు తదితరులు కుమార్ తన పదవీకాలంలో చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వీసీ కుమార్ మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేశానని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.


వీసీ కుమార్‌ను సత్కరిస్తున్న వర్సిటీ సిబ్బంది


# సాక్షి 24|7
## తూర్పుగోదావరి

మంగళవారం 10-4-2018


## జేఎన్‌టీయూకే ఇన్‌చార్జి వీసీగా రామకృష్ణారావు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ఎనిమిది జిల్లాలకు వేదికగా ఉన్న జేఎన్‌టీయూకే వర్సిటీ ఇన్‌చార్జ్ వీసీగా ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు నియమితులయ్యారు. ఇప్పటి వరకూ విధులు నిర్వహించిన వెల్లంకి సాంబశివకుమార్ పదవీకాలం సోమవారంతో ముగియడంతో కృష్ణా యూనివర్సిటీ వీసీగా ఉన్న ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు ఇన్‌చార్జిగా నియమించడంతో సోమవారం రాత్రి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి వీసీ రామకృష్ణారావును రిజిస్ట్రార్ సుబ్బారావు, ప్రిన్సిపాల్ ప్రసాద్ రాజు, రామలింగ రాజు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది అభినందించారు.


ఇన్‌చార్జి వీసీగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణారావు